# ఆదరించండి అభివృధి చేస్తా

**మేకల విట్టల్ సర్పంచ్ అభ్యర్థి (కాంగ్రెస్ పార్టీ)**

బీర్కూర్ మండలం, రిపోర్టర్ (శుభోదయం న్యూస్):

ఆదరించండి అభివృధి చేస్తానంటూ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన మేకల విట్టల్ తమ ప్రచారం జోరుగా చేస్తున్నారు. అధికార పార్టీ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి,తెలంగాణ రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ ఛైర్మెన్ కాసుల బాలరాజు,మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ లు బలపరిచిన అభ్యర్థి కావడంతో జనం లో మరింత ఆదరణ పొందింది. మేకల విట్టల్ ఒక ప్రభుత్వ ఉపాధ్యాయుడు గా ఎంతో మంది విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేసిన ఆయన ఇపుడు పదవి విరమణ పొంది ప్రజాసేవ లో పాల్గొనడానికి సర్పంచ్ గా పోటీ చేస్తున్న ఆయనకు బీర్కూర్ లో ఒక మంచి పేరు ప్రఖ్యాతలు పొందిన చదుకున్న వ్యక్తి కావడంతో గెలుపు అవకాశాలు చాలా మెరుగ్గానే కనిపిస్తున్నాయి. ఈ ప్రచారం లో భాగంగా నాయకులు మాట్లాడుతూ అధికార పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి మేకల విట్టల్ గెలుస్తూనే గ్రామం మరింత అభివృధి నోచుకుంటుంది అని ప్రభుత్వ పథకాలు రైతుభీమ,ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు,అలాగే కాలనీలో సి.సి రోడ్డు వేయడం, భూభారతి పట్టభూముల సమస్యల పరిష్కారం 100% చేస్తా అని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా



జరిగిన మొదటి విడత సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు భారీ స్థానాలను కైవసం చేసుకున్న సందర్భంగా 2వ విడత 3వ విడత ఎన్నికల్లో మంచి మెజార్టీ స్థానాలు వస్తాయి అని కాంగ్రెస్ క్యాడర్ మరింత జోష్ లో ప్రచారం చేస్తున్నారు. మేకల విట్టల్ అటు ప్రభుత్వ ఉపాధ్యాయుడు గా నే కాకుండా ఇటు లయన్స్ క్లబ్ మెంబర్ గా అనేక కార్యక్రమాలు అంగన్వాడీలకు కావలసిన సమగ్రీలు అందించడం లయన్స్ ఆధ్వర్యంలో ప్రతి మంగళవారం ఉచిత కంటి వైద్యశాలలు,ఉచిత డయాబెటిక్ పరీక్షలు నిర్వహించడం. వంటి అనేక కార్యక్రమాలు చేసిన వ్యక్తిగా గ్రామంలో మంచి పేరుని సంపాదించారు. ఎంతో బాధ్యాయుతమైనటువంటి సర్పంచి పదవికి ఎంతో బాధ్యతలు తెలిసిన వ్యక్తి, సమాజంపై మంచి అవగాహన ఉన్నటు వంటి వ్యక్తికి, సమాజ సంక్షేమం ఊరి ప్రజల సంక్షేమం, మన ఊరి సంక్షేమం కొరే వ్యక్తికి ఓటు వేసి



ఆశీర్వదించండి. తనకు వచ్చిన రిమోట్ గుర్తుకు ఓటు వేసి అభివృధి కి పట్టం కట్టి గ్రామ సర్పంచ్ గా భారీ మెజార్టీ గెలిపించాలని ఓటర్లకు కోరుకుంటున్నాడు.

# సిబిఐటి 7వ పరిశోధన దినోత్సవ అంతర్జాతీయ సదస్సులు విజయవంతం

హైదరాబాద్, (శుభోదయం న్యూస్):

చైతన్య భారతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఈ నెల 12 మరియు 13 డిసెంబర్ 2025 తేదీల్లో నిర్వహించిన 7వ రీసెర్చ్ డే 2025తో పాటు ఐదు అంతర్జాతీయ సదస్సులను విజయవంతంగా ముగించింది. ఈ కార్యక్రమం సంస్థలో పరిశోధన, నవోత్తమత మరియు అకడమిక్ సహకారాన్ని మరింత బలోపేతం చేసే కీలక ఘట్టంగా నిలిచింది. ప్రారంభ ప్రసంగంలో సిబిఐటి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి. వి. నరసింహులు గారు, పరిశోధనా సంస్కృతిని అభివృద్ధి చేయడం, నవోత్తమతను ప్రోత్సహించడం మరియు విభాగాల మధ్య అంతర్‌శాఖా భాగస్వామ్యాన్ని పెంపొందించడంలో సంస్థ చేపడుతున్న నిరంతర ప్రయత్నాలను వివరించారు.ఆర్ డి అసోసియేట్ డైరెక్టర్ డా. టి. సుధాకర్ బాబు గారు రీసెర్చ్ డే నివేదికను సమర్పిస్తూ, బయోపాలిమర్స్, పునరుత్పాదక ఇంధనం, స్మార్ట్ సిస్టమ్స్ మరియు సస్టెయినబుల్ ఇంజినీరింగ్ వంటి విభిన్న రంగాల్లోని ఆవిష్కరణలను ప్రతిబింబించేలా 500కు పైగా పరిశోధన సారాంశాలు, పోస్టర్ మరియు ఉత్పత్తి ప్రదర్శనలు నిర్వహించబడినట్లు తెలిపారు. ఈ సదస్సులు ది బోయింగ్ కంపెనీ (అమెరికా), బిట్స్ పిలాని, ఐఐటీ హైదరాబాద్, సాస్త్రా యూనివర్సిటీ, సవేతా యూనివర్సిటీ తదితర జాతీయ, అంతర్జాతీయ ప్రతిష్టాత్మక సంస్థల నుంచి వచ్చిన ముఖ్య వక్తల ప్రసంగాలతో మరింత సుసంపన్నమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య ఆకర్షణగా ప్రధాన అతిథి ప్రొఫెసర్ బిద్యాధర్ సుబుద్ధి, డైరెక్టర్ ఎన్ ఐ టి వరంగల్, అందించిన దూరదృష్టి గల ప్రసంగం నిలిచింది. భారత్ ఆర్థికంగా మాత్రమే కాకుండా పరిశోధన అభివృద్ధి రంగంలోనూ ప్రపంచ నాయకత్వం దిశగా వేగంగా ముందుకు సాగుతోందని ఆయన తెలిపారు. ప్రస్తుతం విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్న అధునాతన శాస్త్రీయ పరికరాలను స్వదేశంలోనే అభివృద్ధి చేసి తయారు చేసే భవిష్యత్తును




ఆయన ఊహించారు. అండర్‌గ్రాడ్యుయేట్ విద్యలో పరిశోధనను సమన్వయం చేస్తున్న సిబిఐటి ప్రయత్నాలను ఆయన అభినందించారు. బోధనలో ఎఐ సాధనాలు సహాయక పాత్ర పోషించగలవు కానీ, ఒక నిబద్ధత గల ఉపాధ్యాయుడు అందించే ప్రేరణ, ఉత్తేజం మరియు మానవీయ అనుబంధాన్ని ఎప్పటికీ భర్తీ చేయలేవని స్పష్టంగా పేర్కొన్నారు. అంతర్‌శాఖా పరిశోధన ప్రాముఖ్యతను నొక్కి చెబుతూ, సిబిఐటి మరియు ఎన్ ఐ టి వరంగల్ మధ్య అంతర్జాతీయ సదస్సులు, ప్రత్యేక పీహెచ్.డి కార్యక్రమాలు, విద్యార్థుల ఇంటర్న్‌షిప్స్, అధునాతన ఆర్ డి సదుపాయాల భాగస్వామ్యం వంటి సంయుక్త కార్యక్రమాలను ప్రతిపాదించారు. ఇది రెండు సంస్థల మధ్య ఒక ఆశాజనకమైన అకడమిక్ భాగస్వామ్యానికి ఆరంభమని ఆయన అన్నారు. పరిశోధనలో విశిష్ట ప్రతిభను ప్రోత్సహించే లక్ష్యంతో రిసెర్చ్ డే అవార్డులు ప్రదానం చేయబడ్డాయి. ఎన్ ఐ ఆర్ ఎఫ్ ప్రమాణాలకు అనుగుణంగా ప్రచురణలు, ఉల్లేఖనలు, క్యూ1 ఉల్లేఖనలు, పేటెంట్లు, ప్రాయోజిత నిధులు మరియు కన్సల్టెన్సీ వంటి విభాగాల్లో విశేష సేవలందించిన అధ్యాపకులను ఈ అవార్డులు గుర్తించాయి. అవార్డు గ్రహీతలుగా డా. బిస్వేంద్ర మిశ్రా, డా. టి. సుధాకర్ బాబు, డా. శ్రీ నాగేంద్ర నాథ్ రెడ్డి, డా. బాలసుభ రెడ్డి ఎం., డా. మహ్మూద్ జియావుద్దీన్ జహంగీర్, డా. కె. జగన్నాథ్ రావు సాథ్ నిలిచారు. అదనంగా డా. పి. సుధాకర్ బాబు , డా. పల్లె కిరణ్ (గణితం) మరియు డా. పి. విజయ్ బాబు గార్లు స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ (అమెరికా) మరియు ఎల్ సి బి ఐ సంయుక్తంగా నిర్వహించిన ప్రపంచ స్థాయి సర్వేలో స్టాన్‌ఫోర్డ్ టాప్ 2% ప్రపంచ శాస్త్రవేత్తల జాబితాలో చోటు దక్కించుకున్నందుకు సత్కరించబడ్డారు.ఐదు అంతర్జాతీయ సదస్సుల వేదికలపై అవార్డు ప్రదాన కార్యక్రమాలు జరగగా, ఈ వేడుక పరిశోధన, నవోత్తమత మరియు ప్రపంచ అకడమిక్ సహకారంలో సిబిఐటి నిబద్ధతను మరోసారి చాటిచెప్పుతూ ఉత్సాహభరిత ముగింపును పొందింది. ఈ కార్యక్రమానికి డైరెక్టర్లు, జాయింట్ డైరెక్టర్లు, విభాగాధిపతులు, సీనియర్ ప్రొఫెసర్లు, అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు మరియు వివిధ సంస్థల నుంచి వచ్చిన ప్రతినిధులు హాజరయ్యారు.

# అభివృద్ధి బిజెపి పార్టీ తోనే సాధ్యం ఎంపీ మాధవనేని రఘునందన్ రావు





మెదక్ జిల్లా, ప్రతినిధి బాలా గౌడ్ (శుభోదయం న్యూస్):

మెదక్ జిల్లా వెల్దుర్తి మండల్ చేరిల్ల గ్రామపంచాయతీ బిజెపి సర్పంచ్ అభ్యర్థి సిన్నింగి కృష్ణయ్య దుర్గమ్మ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓట్లు అడిగే నైతిక హక్కు టిఆర్ఎస్ పార్టీ గాని కాంగ్రెస్ పార్టీ గాని లేదని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నిలబెట్టుకోలేక ప్రజలారా విశ్వాసాన్ని కోల్పోయిందని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేను ఢిల్లీకి వెళ్తే ఎవరు నమ్మే పరిస్థితిలో లేరని నిధులు అడగడానికి పోతే ఇచ్చే పరిస్థితిలో లేరని దొంగల లాగా చూస్తున్నారని సాక్షాత్తు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడం జరిగిందని ఇలాంటి పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేయడం ఎంతవరకు సహజమని ఈరోజు మీకు ఎలాంటి అవసరమైన ఎంపీ రఘునందన్ రావు ఉన్నాడని మీకే కష్టం వచ్చినా నా వద్దకు రాగలరని కేంద్రంలో మన ప్రభుత్వము ఉన్నది ఎలాంటి డెవలప్మెంట్ అయినా ఫైనాన్స్ నిధులైన తీసుకొచ్చి మీ గ్రామ పంచాయతీని తీర్చి దిద్దుతానని అట్లాగే వెల్దుర్తి చేరిల్ల రోడ్డు ఆరు నెలల్లో పూర్తి చేస్తానని అలా చేయకుంటే మరొకసారి నన్ను గ్రామానికి రానీయకండి మీ సమస్య నా సమస్యగా భావించి చిన్నంగి కృష్ణయ్య దుర్గమ్మలను జరగబోయే ఎలక్షన్లలో అత్యధిక మెజారిటీతో గెలిపించి మీ గ్రామ అభివృద్ధికి నేను తోడుంటానని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా నాయకులు బుచ్చయ యాదవ్ ఏ శ్రీనివాస్ గౌడ్ బిజెపి వెల్దుర్తి మండల అధ్యక్షులు దాసు పెద్ద ఎత్తున గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## బీర్కూర్ గ్రామం లో ఊపందుకున్న ప్రచారం


బీర్కూర్ మండలం, రిపోర్టర్(శుభోదయం న్యూస్):



కామారెడ్డి జిల్లా బీర్కూర్ గ్రామ పంచాయతీకి జరుగుతున్న ఎన్నికల ప్రచారం లో భాగంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి మేకల విట్టల్ రిమోట్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీ గెలిపించాలని అలాగే 4వ వార్డుకు కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీ చేస్తున్న మద్నూర్ కవిత శంకర్ గ్యాస్ పొయ్యి గుర్తుకు ఓటు వేసి అభివృధి పట్టం కట్టాలని జోరుగా ప్రచారం నిర్వహిస్తున్న సహకార సంఘం అధ్యక్షులు ఇంగు రాములు నాయకులు అవారి గంగారాం, గొల్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధికి పట్టం కట్టండి మియ్యాపురం శశికాంత్

బీర్కూర్ మండలం, రిపోర్టర్(శుభోదయం న్యూస్):



కామారెడ్డి జిల్లా బీర్కూర్ గ్రామ పంచాయతీకి జరుగుతున్న ఎన్నికల ప్రచారం లో భాగంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి మేకల విట్టల్ రిమోట్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీ తో గెలిపించాలని అలాగే 9వ వార్డుకు కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీ చేస్తున్న మాలిగే మహేష్ స్టూల్ గుర్తుకు ఓటు వేసి అభివృధి కి పట్టం కట్టాలని జోరుగా ప్రచారం నిర్వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ యువనాయకులు మియ్యాపురం శశికాంత్.

## రైల్వే బ్రిడ్జ్ పూర్తైయ్యేదెన్నడో


ఘట్కేసర్, రిపోర్టర్(శుభోదయం న్యూస్):



ఘట్కేసర్ రైల్వే స్టేషన్ సమీపంలో నిర్మిస్తున్న రైల్వే బ్రిడ్జ్ పనులు నత్త నడకన సాగుతున్నాయి. రెండు సంవత్సరాలు పూర్తి కావస్తున్నా ఇంకా పనులు పూర్తి కాకపోవడంతో స్థానికులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఈ రైల్వే బ్రిడ్జ్ పూర్తయితే కొండాపూర్, భోగారంతో పాటు మధురా నగర్, పలు కాలని వాసులకు ప్రయాణం సులువు కానుంది. ఆర్ ఓ బి పనులు ఆలస్యమవుతుండంతో అటు విద్యార్థులు ఇటు ప్రయాణికులు ఎలిమినేటి మాధవరెడ్డి బ్రిడ్జి దాటి వెళుతూ సుమారు 3 కిలో మీటర్ల దూరం వెళ్ళవలసి వస్తుందని వాపోతున్నారు. బ్రిడ్జి పక్కన వేసిన మట్టి రోడ్డు గుంతలుగా మారడంతో ప్రయాణికులు నానా ఇబ్బందులకు గురి అవుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు దృష్టి సారించాలని వెంటనే బ్రిడ్జి పనులను పూర్తి చేయాలని వేడుకొంటున్నారు.

## ఒక్క ఛాన్స్ ఇస్తే మోత్కూర్ గ్రామాన్ని అభివృద్ధి చేస్తాను భారతీయ జనతా పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి పోరల అనంతయ్య

పరిగి రిపోర్టర్(శుభోదయం న్యూస్):



దోమ మండలం మోత్కూర్ గ్రామం లో భారతీయ జనతా పార్టీ బలపరిచిన పోరల అనంతయ్య ప్రచారంలో గెలుపే లక్ష్యంగా పాల్గొన్నారు. సర్పంచ్ అభ్యర్థి అనంతయ్య మాట్లాడుతూ గ్రామానికి కావలసిన నిధులు సమకూర్చుకొని అన్ని సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం నుండి చెత్త సేకరణ, ఉచిత రేషన్ బియ్యం, స్మశాన వాటిక, ఉచిత ఉజ్వల గ్యాస్ కలెక్షన్, పల్లె ప్రకృతి వనాలు, అందుతున్నాయి. వీటికి తోడుగా గ్రామ సర్పంచిగా గెలిపిస్తే గ్రామానికి అన్ని సౌకర్యాలు కల్పిస్తానని అన్నారు. గ్రామ ప్రజలంతా ఏక తాటిగా ఏర్పడి ఒక్క అవకాశం కల్పిస్తే గ్రామాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని అన్నారు. పోటీలో ఉన్న అభ్యర్థుల మాయ మాటలు నమ్మి మోసపోవద్దని అన్నారు. స్వీయ సంపాదన నా లక్ష్యం కాదు గ్రామ అభివృద్ధి నా లక్ష్యం అనే ఉద్దేశంతో గ్రామ సర్పంచ్ గా పోటీ చేస్తున్న నన్ను ఆశీర్వదించి మీ అమూల్యమైన ఓటు కత్తెర గుర్తుపై వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గ్రామస్తులను కోరారు.....

